ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 11, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# గ్రామ పంచాయతీ భవనానికి తాళం వేసిన కాంట్రాక్టర్

– రెండేళ్లు గడిచిన లక్ష యాభై వేల బిల్లు రాలేదని ఆవేదన.

– బకాయిలతో మండల వ్యాప్తంగా చర్చ నియాంశంగా మారిన సంఘటన






# వివో బిల్డింగ్స్ పనులు.. యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

– ఉపాధి కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,జూన్ 10( ప్రజాజ్యోతి ) జిల్లాలో వివో బిల్డింగుల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, వివో బిల్డింగుల నిర్మాణం, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అమలు, కిశోర బాలికల సంఘాల ఏర్పాటు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల స్థాపన తదితర అంశాలపై ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వివో బిల్డింగుల నిర్మాణ

# ఏ సి బి వలలో సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ అరెస్ట్



కరీంనగర్ బ్యూరో,జూన్ 10(ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న దనుక రాధికను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కరీంనగర్ రేంజ్ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు.ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, కాంట్రాక్టర్ల బిల్లుల క్లియరెన్స్ను వేగవంతం చేయడం వంటి అధికారిక పనుల కోసం బినామీ ఖాతాల ద్వారా కాంట్రాక్టర్ల నుంచి అక్రమ కమీషన్లు వసూలు చేసినట్లు విచారణలో గుర్తించారు. అలాగే ఇటువంటి లావాదేవీలకు సహకరించేలా అవుట్సోర్సింగ్ సిబ్బందిపై అనవసర ఒత్తిడి తీసుకువచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఐసీడీఎస్కు గుడ్లు, పప్పులు మరియు ఇతర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నుంచి లంచాలు డిమాండ్ చేసి, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు మరియు తన కుటుంబ సభ్యుల ఖాతాల ద్వారా

# తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు



# మత్తు రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి

– చందపల్లి దర్గాలో అవగాహన కార్యక్రమం, మొక్కల నాటకం

– యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీసీపీ బి. రామ్ రెడ్డి



# మోడీ పాలన బాగుండాలని రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిజెపి నాయకులు

**-12 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అవినీతి లేకుండా మంచి పరిపాలన అందిస్తున్న మోడీ ప్రభుత్వం**



**గంభీరావుపేట జూన్ 10 ( ప్రజా జ్యోతి):** గంభీరావు పేట మండల కేంద్రంలో బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షులు కోడె రమేశ్, బిజెపి నాయకులతో కలిసి నరేంద్ర మోడీ గారి సేవాస్పూర్తి పాలనను పురస్కరించుకొని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో "సేవే పరమో ధర్మః అనే భావన స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి అనే లక్ష్యాలతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు సేవాస్పూర్తికి నిదర్శనం. పేదల సంక్షేమం -- అంత్యోదయ దృష్టిసమాజంలోని చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ప్రయోజనాలు అందాలని లక్ష్యంగా పెట్టుకొని పలు పథకాలు అమలు చేశారు. జనధన్ యోజన ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలు ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్లుబఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత స్వచ్ఛ భారత్ -- శుభ్రమైన భారతం ద్వారా దేశవ్యాప్తంగా పరిశుభ్రతపై అవగాహన పెంచి, కోట్లాది మరుగుదొడ్ల నిర్మించారు. సాగు ఖర్చులు తగ్గించేందుకు చర్యలు తీసుకున్నారు. మహిళా శక్తీకరణబేటీ బచావో, బేటి పడావో వంటి కార్యక్రమాలతో మహిళల విద్య, భద్రతపై దృష్టి పెట్టారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం ఇచ్చారు. కోవిడ్ సంక్షోభంలో సేవా భావం సమయంలో ఉచిత టీకాలు, ఆహార పంపిణీ, ప్రజల రక్షణ కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నరేంద్ర మోడీ గారి పాలనలో సేవాస్పూర్తి, సంకల్పం, పారదర్శకత ప్రధానంగా కనిపిస్తున్నాయి. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే నినాదంతో ప్రతి వర్గానికీ అభివృద్ధి చేరేలా కృషిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, కార్యదర్శి స్వామి నాయకులు పత్తి స్వామి ,డాక్టర్ సత్యనారాయణ బండ దేవయ్య సర్వోత్తమ్, కిషన్ రావు, శ్రీనివాస్ రాజు దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి శ్రీనివాస్ గౌడ్ నరేష్ రమేష్ రాజేష్ నాయకులు పాల్గొన్నారు.

# మత్తు రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి

**- చందపల్లి దర్గాలో అవగాహన కార్యక్రమం, మొక్కల నాటకం**

**- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీసీపీ బి. రామ్ రెడ్డి**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 10 ప్రజాజ్యోతి:**మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి దర్గా ప్రాంగణంలో ఈగల్ ఫోర్స్, అటవీ శాఖ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం, మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను కూడా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్య, ఉపాధి, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా సమాజాన్ని సరైన దిశలో నడిపించవచ్చని తెలిపారు. గంజాయి, మాదక ద్రవ్యాలు మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

అవగాహన కార్యక్రమం అనంతరం చందపల్లి దర్గా ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని ఇచ్చారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని వివరించారు.

**పలువురి పాల్గొనిక**

ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, ఈగల్ ఫోర్స్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువకులు, ప్రజలు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం,




**ఎండపల్లి జూన్ 10, ప్రజా జ్యోతి,** ఎండపల్లి మండల కేంద్రంలో బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వసతి గృహ సంక్షేమ అధికారి మహమ్మద్ అప్సర్ ఒక ప్రకటనలో కోరారు ,వసతి గృహంలో 78 సీట్లు ఖాళీగా ఉన్నాయని మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు కులం ,ఆదాయం ,ఆధార్ కార్డు విద్యార్హత (బోనఫైడ్) ధ్రువీకరణ పత్రాలతో పాటు జిరాక్స్ పత్రాలు జత చేసి నేరుగా, తహసిల్దార్ కార్యాలయం పైన ఉన్న ప్రభుత్వ వసతి గృహంలో అందించాలని ,మిగతా వివరాలకు కింది 89199 54982, ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని పేర్కొన్నారు,

# ఘనంగా ఏం ఎల్ ఏ జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట జూన్10(ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో పాట పలు గ్రామాల్లో మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని కేక్ కట్ చేసి కవ్వంపల్లి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మానకొండూర్ అభివృద్ధి ప్రదాత కవ్వంపల్లి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవ చేస్తూ ఉన్నత పదవులు అధిరోహించాలని భగవం తుడిని వేడుకుంటున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. మహేందర్రెడ్డి పాశం రాజేందర్ రెడ్డి ఇల్లంతకుంత సర్పంచ్ మామిడి రాజు, వొల్లాల రజిత వెంకటేష్, పందుగ సునీత, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కేడీసీసీబీ ఉద్యోగులకు ఘనసన్మానం



**వేములవాడ,జూన్.10:ప్రజాజ్యోతి** కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కేడీసీసీబీ వేములవాడ శాఖలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను బుధవారం వేములవాడ ప్యాక్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం ఘనంగా సన్మానించింది. ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న బ్యాంకు సిబ్బంది అరుణ్ కుమార్, ఝాన్సీ, శ్రీకాంత్‌లను శాలువాలతో సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ, సహకార రంగ ఉద్యోగాలలో బదిలీలు సహజమని పేర్కొన్నారు. వేములవాడ శాఖలో పనిచేసిన కాలంలో ఈ ముగ్గురు ఉద్యోగులు ఎంతో బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించారని కొనియాడారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని గౌరవించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు రాజయ్య, సంజీవరెడ్డి, కొండ శేఖర్, అమృత, సీఈఓ లక్ష్మణ్, మాజీ డైరెక్టర్లు గుడిసె సదానందం, రాచర్ల మహేందర్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ విజయ్ పవన్, ఉద్యోగులు సతీష్, శ్వేత, లావణ్య, అంజలి, విమల, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి 12 మంది హైస్కూల్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారం అవార్డ్స్ అందజేసిన గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్



గంభీరావుపేట జూన్ 10 (ప్రజా జ్యోతి): గంభిరావు పేట మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాత్రిబుల్ ఐటీ బాసరకు సెలెక్ట్ కాబడిన 3 విద్యార్థులుసదిశ ఫౌండేషన్ కి సెలెక్ట్ కాబడిన విద్యార్థిని మరియుఆర్ జి రావు ట్రస్ట్ కి ఎంపిక కాబడిన విద్యార్థి తో పాటుజాతీయస్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న 6 క్రీడాకారులు, ఇండియన్ ఆర్మీలో సెలెక్ట్ కాబడిన విద్యార్థి లనుమొత్తం వివిధ విభాగాలలో కలిపి 12 మంది విద్యార్థులకు సన్మానం చేసిన కొత్తపెల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుఈ కార్యక్రమంలో కొత్తపెల్లి గ్రామ ప్రజలు అధికారులు ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేణికుంటలో ప్రగతి ప్రణాళిక గ్రామ సభ



తిమ్మాపూర్ జూన్ 10 ( ప్రజాజ్యోతి ) :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో బుధవారం 99 రోజుల ప్రగతి ప్రణాళిక ముగింపు సందర్భంగా గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రత, తాగునీరు,వీధి దీపాలు,రోడ్లు,డ్రైనేజీ, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే కాకుండా యువత, మహిళల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు,గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ మొక్కల పెంపకం, పారిశుధ్య కార్యక్రమాలు,ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే తాగునీటి సరఫరా,వీధి దీపాల మరమ్మత్తులు, రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజల భాగస్వామ్యంతోనే రేణికుంటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని సర్పంచ్అనా న్నరు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు తిమ్మాపూర్ మండలం ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు పోతుగంటి అనిల్ బావండ్ల ప్రవీణ్ బోయిని సతీష్ ఏ. ఈ,మౌనిక ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ,వైద్య అధికారి జావేరి యా,అగ్రికల్చర్ ఏ. ఈ. ఓ శ్వేత,జి. ఎన్. ఎం పద్మ, ఆశ కార్యకర్త లు,ఎలుక విజయలక్ష్మి శ్వేత కర్ర అరుణ, జడ్. పి. హెచ్. ఎస్ స్కూల్ హెచ్. ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగ న్వాడీ టీచర్స్,ల్యాగల స్వరూప నల్లాల రజిత గ్రామ కార్యదర్శి శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం అవసరం

– పెద్దపల్లి అటవీ అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్

– ప్లాస్టిక్ రహిత పర్యావరణం, అటవీ సంరక్షణపై గ్రామీణ ప్రజలకు –అవగాహన కల్పించిన అటవీశాఖ అధికారులు



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్–10 ప్రజా జ్యోతి;** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా, బుధవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అటవీ అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి మండలం, సబితం గ్రామంలోని పర్యాటక ప్రాంతం (సబితం జలపాతం) వద్ద ?స్థానిక గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన, వాటిని రీసైక్లింగ్ చేయడం వల్ల కలిగే ఉపయోగాలు, అటవీ సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పర్యావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది 32 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబితం గ్రామ సర్పంచ్ ఎస్. ఎన్. సరోజన, కానుపురం ఎస్. ఐ. శ్రీ ప్రసాద్, పెద్దపల్లి రూరల్ ఎస్. ఐ. స్వప్న హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఆటో రేంజ్ అధికారి టి సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, అటవీ సంపదను కాపాడుకోవాలని ప్రజలను కోరారు. పర్యావరణ హితమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్తును అందించవచ్చని వారు పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. వినయ్ నాయక్ అటవీశాఖ అధికారులు రమేష్ ,దేవదాస్, కొమురయ్య,నర్సయ్య,రహమతుల్లా ,అమీరుద్దీన్ ప్రదీప్, పవన్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రాణాల కంటే వేగం ముఖ్యం కాదు



– సురక్షితంగా ఇంటికి చేరుకుందాం

– హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన

–యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం అందరి బాధ్యత

: డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 10 ప్రజాజ్యోతి:**ప్రాణాల కంటే వేగం ముఖ్యమేమీ కాదని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచించారు. అలాగే యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ హనుమంతునిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు డీసీపీ బి. రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న “అరైవ్ -- అరైవ్” కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

**పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రుల దృష్టి అవసరం**

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం, గురువుల పట్ల భక్తి కలిగిన విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ప్రస్తుతం మాదకద్రవ్యాల వ్యసనం యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారిలో ప్రవర్తనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని, ఇంట్లో వస్తువులు ధ్వంసం చేయడం, తల్లిదండ్రులను బెదిరించడం, అనవసర డబ్బులు డిమాండ్ చేయడం, మానసిక ఒత్తిడికి గురిచేయడం వంటి లక్షణాలు ఉంటాయని వివరించారు.

**అనుమానం ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలి**

పిల్లల్లో ఇలాంటి మార్పులు కనిపిస్తే తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. పోలీసులు అవసరమైన కౌన్సెలింగ్ అందించడమే కాకుండా వైద్య నిపుణులు, మనోవైద్యుల సహకారంతో పిల్లలను సరైన మార్గంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

డ్రగ్స్ బారిన పడిన యువతలో కనిపించే లక్షణాలపై ఇప్పటికే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నిపుణులు అవగాహన కల్పిస్తున్నారని, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు**

మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో విస్తృత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన, మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేత, ఆరోగ్య శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు

## – ప్రజాపాలన – ప్రగతిప్రణాళిక

**వేములవాడ,జూన్,10:ప్రజాజ్యోతి** 99రోజులకార్యాచరణప్రణాళిక కార్యక్రమంలోభాగంగావేములవాడ మున్సిపల్ 11, 24 వార్డుపరిధిలోవార్డుసభలోరూరల్ మండలంమల్లారం గ్రామ సభలో పాల్గొనిఇందిరమ్మచీరలనుపంపిణీ చేసిన విప్99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11, 24 వార్డుల్లో గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వార్డు సభ , వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో ప్రత్యేక గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రామ , వార్డు సభలో వర్షాకాల ముందస్తు చర్యలు, జల సంరక్షణ, వన మహోత్సవం, సురక్షిత తాగునీరు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ, వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. అనంతరం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు.. జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారుదేశంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శం ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం పై, కేరళ ముఖ్యమంత్రి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పై మొదటి సంతకం చేశారని అన్నారురాష్ట్రంలో కుల గణన చేసిన తర్వాత నరేంద్ర మోదీ దిగి వచ్చి దేశంలో జనగణ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు..దేశంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం



కోసం 5 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారుఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గతంలో బేస్ మెంట్, గోడలు కట్టుకుని ఉన్నా వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు కింద ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని అన్నారు పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్నిరైతులు గమనించాలని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా పొలస తరహాలో మర్రిపల్లిలో 40 ఎకరాల్లో నిర్మాణం చేస్తున్నమని అన్నారు తద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారువేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శంకు స్థాపన చేశారని గుర్తు చేశారు. మరో వెయ్యి ఏండ్ల పాటు ఆలయం ఉండేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని, దేశానికి రోల్ మోడల్ ఈ పథకమని పేర్కొన్నారు. సొంత ఇంటి కల నిజం చేసేందుకు రూ.5 లక్షలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు సొంత ఇల్లు కల నిజం చేయడంతో పాటు ఎందరికో ఉపాధి మార్గం దొరుకుతుందని తెలిపారు. త్వరలో రెండో దశలో అర్హులకు ఇస్తామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, ఆర్డీవో కే ఎస్ బి కుమారి, కమిషనర్ లోకేష్ ,డీఎస్పీ శ్రీనివాస్,మండల ప్రత్యేక ఆఫీసర్ లక్ష్మి రాజం,మల్లారం సర్పంచ్ అర్పితరెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రినరేంద్రమోదీ దీర్ఘాయుష్షుకోసం ముస్తాబాద్‌లో ప్రత్యేకపూజలు

**ముస్తాబాద్, జూన్10 (ప్రజా జ్యోతి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుతూ ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మంగళఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా పనిచేసిన నాలుగు వేల మూడు వందల తొంభై ఎనిమిది రోజుల రికార్డును సుమారు ఆరు దశాబ్దాల అనంతరం నరేంద్ర మోదీ అధిగమించిన శుభ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సౌల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సంస్కరణలు, విప్లవాత్మక నిర్ణయాలు తీసుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో, మరింత ఉత్సాహంతో దేశాన్ని ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, జిల్లెల్ల మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు



మెరుగు అంజాగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, మండలఉ ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కసోడి రమేష్, వరి వెంకటేష్, తన్నీరు ప్రభాకర్ రావు, మొర్రాయిపల్లె సర్పంచ్, మొంగని శ్రీనివాస్, మీసా స్వామి, చిట్టినేని శ్రీనివాస్ రావు, పప్పుల శ్రీకాంత్, యాదగిరి, కటకం మహేష్, ఆకాశ్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ సభలు,




**ఎండపల్లి,జూన్ 10, ప్రజా జ్యోతి** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక గ్రామ సభలు అని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, పచ్చదనం,మౌలిక వసతులు కల్పనపై ప్రత్యేకంగా చర్చించారు,అలాగే ఇప్పటి వరకు జరిగిన పలు అభివృద్ధి పనులను వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీవో కృపాకర్, ఎస్ ఐ పి ఉదయ్ కుమార్,గ్రామీణ నీటి సరఫరా ఏ ఈ సాయి కుమార్,గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్,ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ, వార్డు సభ్యులు,రామగిరి రజిత, చెనెల్ల వేణు పాలకుర్తి తిరుపతి,మూల ప్రశాంత్,జైనపురం తిరుపతి,బిసగోని అంజలి,జక్కుల మల్లీశ్వరి , గౌరి చంద్ర మౌళి, గొల్లపెల్లి నాగలక్ష్మి ,వ్యవసాయ విస్తరణ అధికారిని లావణ్య, పల్లె దవాఖాన వైద్యాధికారినీ రక్షిత, అంగన్వాడి టీచర్లు,మహిళా సంఘాల ప్రతినిధులు,ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా మెరుగు జానీ నియామకం,



**ఎండపల్లి, జూన్10 ప్రజా జ్యోతి** రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరం కార్యదర్శిగా మెరుగు జానీ నియామకం అయ్యారు,జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం రోజున ఏ బి కన్వేషన్ హాల్ లో ఉప సర్పంచ్ ల పోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ అద్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం జరిగింది,ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం రాజారాంపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేరుగు జంపన్న అలియాస్ జానీ ని రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తూ అలాగే పూర్తి మండలాల ఉప సర్పంచులు హాజరు కానందున తాత్కాలిక జిల్లా కమిటి వేయడం జరిగింది అని మేరుగు జానీ ఒక ప్రకటనలో తెలిపారు,అలాగే జిల్లా కన్వీనర్ లుగా ముత్యాల స్వామి మల్లన్నపేట కో కన్వీనర్ గురిజాల బుచ్చిరెడ్డి గొల్లపెల్లి కన్వీనర్ లుగా జంగ్ లావణ్య శ్రీనివాస్ బుగ్గారం గుర్రపు తిరుపతి గంగాపూర్ సింహరాజు క్రాంతి కొత్తపేట కందరి ముత్యపురెడ్డి ముత్యంపేట వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్య నిర్వాహక అద్యక్షులు కటుకం స్వప్న అలాగే రాష్ట్ర నాయకులు మహ్మద్ రఫీ,ఉప సర్పంచులు హాజరయ్యారు,కాగా ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియామకం కావడం పట్ల మండల ప్రజలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

## రేణికుంటలో ప్రగతి ప్రణాళిక గ్రామ సభ




తిమ్మాపూర్ జూన్ 10 ( ప్రజాజ్యోతి ):- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో బుధవారం 99 రోజుల ప్రగతి ప్రణాళిక ముగింపు సందర్భంగా గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రత, తాగునీరు,వీధి దీపాలు,రోడ్లు,డ్రైనేజీ, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే కాకుండా యువత, మహిళల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు,గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ మొక్కల పెంపకం, పారిశుధ్య కార్యక్రమాలు,ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే తాగునీటి సరఫరా,వీధి దీపాల మరమ్మత్తులు, రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజల భాగస్వామ్యంతోనే రేణికుంటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు తిమ్మాపూర్ మండలం ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు పోతుగంటి అనిల్ బావండ్ల ప్రవీణ్ బోయిని సతీష్ ఏ.ఈ.,మౌనిక ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ,వైద్య అధికారి జావేరియా,అగ్రికల్చర్ ఏ.ఈ. ఓ.శ్వేత,జి.ఎన్.ఎం పద్మ, ఆశ కార్యకర్తలు,ఎలుక విజయలక్ష్మి శ్వేత కర్ర అరుణ, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్.ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్,ల్యాగల స్వరూప నల్లాల రజిత గ్రామ కార్యదర్శి శ్రీధర్,ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన చల్మెడ.



కోనరావుపేట, జూన్.10(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన గోపు మల్లేశం, ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా కరీంనగర్లోని చల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొందడంతో వారిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, అతనిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అతనికి మెరుగైన వైద్యం అందించాలని రైతులకు సూచించారు.

## వార్డ్ కౌన్సిలర్ ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలి

–రాబోయే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

సుల్తానాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి): ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు తాను త్వరలోనే "వార్డు బాట" కార్యక్రమాన్ని చేపడతానని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ప్రకటించారు. ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యే ఉంటూ సేవలు అందించినప్పుడే అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరుతాయని ఆయన అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 1, 13, 14, 15 వార్డులకు సంబంధించిన వార్డు సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రజలు, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసేవ అనేది ఎన్నికలతో ముగిసిపోకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు తమ వార్డుల్లో నిత్యం పర్యటిస్తూ ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వార్డుల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని హితవు పలికారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, డ్రైనేజీలు, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు త్వరలోనే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో నాలుగు నుంచి ఐదు రోజుల పాటు ప్రత్యేక పర్యటన చేపడతానని తెలిపారు. ప్రతి వార్డులో పర్యటిస్తూ తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తానన్నారు. పట్టణ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్న ఆయన, ఇప్పటికే రోడ్ల విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. త్వరలోనే మరిన్ని సీసీ రోడ్ల




నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. సుల్తానాబాద్‌ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు .వ్యవసాయ రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు మూడు లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోళ్లు విజయవంతంగా పూర్తిచేశామని తెలిపారు. ఎలాంటి కటింగులు లేకుండా రైతుల పంటను కొనుగోలు చేసి వారి శ్రమకు గౌరవం ఇచ్చామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో తలెత్తిన సమస్యలను అధిగమిస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.రైతు భరోసా, రైతు భీమా, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, దీనిని చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక విమర్శలకు దిగుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ ప్రభుత్వానికి బలమని, అభివృద్ధి మరియు సంక్షేమమే తమ రాజకీయాలకు కేంద్రబిందువని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్, రమేష్ తహసీల్దార్ బషీరుద్దీన్ ఏఈ కిషోర్ వైద్యాధికారి ఉదయ్ కుమార్ కౌన్సిలర్లు వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ సిద్ధ తిరుపతి గాదాస్ మంజుల రవీందర్ ఈర్ల స్వరూప శేఖర్ గాజుల రాజమల్లు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వేగోళం శంకర్ అమీర్ శెట్టి తిరుపతి పల్లె సురేష్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనానికి తాళం వేసిన కాంట్రాక్టర్

– రెండేళ్లు గడిచిన లక్ష యాభై వేల బిల్లు రాలేదని ఆవేదన.

– బకాయిలతో మండల వ్యాప్తంగా చర్చ నియాంశంగా మారిన సంఘటన.





కోనరావుపేట,జూన్.10(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి కాంట్రాక్టర్ అందెం మల్లారెడ్డి తాళం వేశారు.. గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి రెండేళ్లు గడుస్తున్నా తనకు రావాల్సిన రూ. 1.50 లక్షల బిల్లు ఇప్పటికీ చెల్లించలేదని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులను ప్రజాప్రతినిధులను సంప్రదించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించడం లేదని ఆయన తెలిపారు. అప్పటి సర్పంచ్, వార్డు సభ్యులు అధికారులు బిల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు డబ్బులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం వల్ల తాను నష్టపోయానని వాపోయారు.. తనకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని అధికారులను వేడుకుంటున్న మల్లారెడ్డి, బిల్లు చెల్లించిన తర్వాతే గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించుకోవాలని స్పష్టం చేశారు.. ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారగా, సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.. గ్రామాభివృద్ధి కోసం నిర్మించిన పంచాయతీ భవనం... ఇప్పుడు బకాయిల వివాదంతో వార్తల్లో నిలిచింది. రెండు సంవత్సరాలుగా బిల్లు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ ఏకంగా భవనానికి తాళం వేయడం కలకలం రేపుతోంది. తనకు రావాల్సిన రూ. 1.50 లక్షలు చెల్లించే వరకు భవనం ప్రారంభించవద్దని కాంట్రాక్టర్ తెలిపారు...

# హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకనే రోడ్డు ప్రమాదాలు

## – ఐ జి రమేష్ నాయుడు (రోడ్ సేఫ్టీ)

**చొప్పదండి, జూన్10 (ప్రజా జ్యోతి):** హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించక నిర్లక్ష్యం చేయటంతోనే ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి సంవత్సరం వేలాదిమంది మృత్యువాత పడుతున్నారని ఐజి రమేష్ నాయుడు(రోడ్ సేఫ్టీ) అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చొప్పదండిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల పెంపకం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు. వాహనదారులు హెల్మెట్ ,సీట్ బెల్ట్ ధరించడమే కాకుండా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా అదనపు కలెక్టర్అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




మాట్లాడుతూ అతివేగం ,ఓవర్ టేక్ తో ప్రమాదాల బారిన పడవద్దని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ సరిగ్గా ధరిస్తే నూటికి 90 శాతం ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసిపి విజయ్ కుమార్, సిఐ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి, గంగాధర్ ఎస్సై వంశీకృష్ణ, రామడుగు ఎస్ఐ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ సరిత, వైస్ చైర్ పర్సన్ మానస, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తాసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాలరావు, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ.

- సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.
- కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ నేతల ఆందోళన,
- చాడ,పంజాల సహా పలువురు నేతల అరెస్ట్.



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 10( ప్రజాజ్యోతి ) సామాన్య, పేద ,మధ్యతరగతి కుటుంబాలపై భారం వేసి ఎందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ , పెట్రోల్,డీజిల్ ధరలు పెంచిందని దేశం అప్పుల ఊబిలోకి కోరుకుపోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ కారణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. వంట గ్యాస్, పెట్రోల్,డీజిల్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ బుధవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపిడివో కార్యాలయం చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్ళేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై రోజు రోజుకు పెనుభారం మోపుతుందని,విచ్చల విడిగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతుందని,ధరలు పెరగడం వల్ల ప్రజల జీవనప్రమాణలపై ఆ ప్రభావం పడుతుందని ఆరోపించారు. బీజేపీ 12 ఏళ్లలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు డబుల్ చేసిందని,ఇంకా పేరుతాయని సంకేతాలు ఇవ్వడం సిగ్గుచేటని,మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెంచిందని,75రూపాయలు ఉన్నత కిలో నూనె నేడు 165 రూపాయలు ఉందని,కంది,పెసర,శనిగ పప్పులు,నిత్యం వంటకు ఉపయోగపడే ప్రతీ వస్తువు ధర పెంచడంతో పేదల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు. దేశ సంపదను అదానీ,అంబానీ లకు దోచిపెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు ధరల పెరుగలపై సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తూ,దేశ వ్యాప్తంగా ఆగస్టు లో యాత్రలు చేస్తున్నామని, సెప్టెంబర్ లో ఛలో డిల్లీ కార్యక్రమం పిలుపునిచ్చామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ధరల పెరుగుదలపై కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మి,టేకుమల్ల సమ్మయ్య,బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు గోవిందుల రవి,బండ రాజిరెడ్డి, చొక్కల్ల శ్రీశైలం,గజ్జి ఆయిలయ్య,ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,లంకదా సరి కల్యాణ్,పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ,కొట్టె అంజలి,నలువాల సదానందం,అందె చిన్న స్వామి,బోయిని వల్లభాయ్ పటేల్,చాడ శ్రీధర్ రెడ్డి,మావురపు రాజు,తేరాల సత్యనారాయణ,మచ్చ రమేష్,బామండ్ల పెల్లి యుగేందర్, ఇజ్జగిరి రామ్ గోపాల్,మాదారపు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కవ్వంపల్లి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కవ్వంపల్లి మహా కుటుంబం

**కరీంనగర్ టౌన్, జూన్ 10 (ప్రజాజ్యోతి )** మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా కవ్వంపల్లి మహా కుటుంబం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మహా కుటుంబం సమన్వయకర్త కవ్వంపల్లి భూమేష్ , సభ్యులు కవ్వంపల్లి కనకరాజు , కవ్వంపల్లి సంజీవ్ , కవ్వంపల్లి వేణు కుమార్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



# తెలంగాణ రక్షణ సమితి లో భారీగా చేరికలు



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జున్ 10 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డి పేట, వీర్నపల్లి మండలంలోని వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీయర్లు, లాయర్లు బుధవారం టిఆర్ఎస్ పార్టీలో జిల్లా ఇంచార్జ్ మజీద్ నాయకులు సయ్యద్ జావిద్, కదిరే భాస్కర్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని టిఆర్ఎస్ భవనంలో టిఆర్ఎస్ అధినేత కవిత చేతుల మీదుగా కండువాలు కప్పుకొని భారీగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మజీద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి స్వచ్ఛందంగా పలు పార్టీల కార్యకర్తలు, నాయకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అన్ని గ్రామాలలో ప్రజలు కవితక్క ప్రవేశపెట్టిన పాంచ జన్య పథకాలు చాలా బాగున్నాయని ప్రజలందరూ కవితక్క నాయకత్వాన్ని కోరుకుంటూ టిఆర్ఎస్ ను ఆదరించడం జరుగుతుందన్నారు. కవితక్క తెలంగాణ రాష్ట్ర తొలి మహిళ ముఖ్యమంత్రి కాగానే ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు, రైతే రాజు పథకాలు, సామాజిక న్యాయం అమలు చేస్తానని రాష్ట్ర ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రజలందరూ మార్పు కోరుకుంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీని ఆదరించాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మజీద్ కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ గుంటుక సంపత్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ సుధాకర్ శర్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# జెన్ జెడ్ పాటని రిలీజ్ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్..



**కరీంనగర్ టౌన్, జూన్ 10( ప్రజాజ్యోతి )** భారత ప్రధాని నరేంద్రమోడి నేటితో 12 ఏళ్ల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్బంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మోదిపై రూపొందించిన మాస్ జెన్ జెడ్ ర్యాప్ సాంగ్ ని బుధవారం రోజున కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ చేతుల మీదుగా పాటను విడుదల చేశారు. ఈ సందర్బంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశం కోసం,నేటి యువత కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ప్రపంచనేత మోదిపై చేసిన పాట బాగుందని కొనియాడారు. మోదీ యువతకోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను బీజేవైఎం ఆధ్వర్యంలో వారికి చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ,డిప్యూటీ మేయర్ సునీల్ రావు , బిజెపి రాష్ట్ర ,జిల్లా నేతలు , కార్పోరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ముందుండే నాయకుడు కవ్వంపల్లి

### కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న



కరీంనగర్ కలెక్టరేట్,జూన్ 10( ప్రజాజ్యోతి ) మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు అర్ష మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వైద్యుడిగా, విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా ప్రజల్లో విశేష గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మానకొండూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుంటున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకుడు అర్ష మల్లేశం మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దళితులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ నిత్యం సేవలందిస్తున్నారని అన్నారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్,కాశెట్టి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్,అహ్మద్ హుస్సేన్, మూల కృష్ణారెడ్డి, శంకర్ బాబు, మైసాని మనోహర్, కాసారపు కిరణ్, గండి శ్యామ్, సమ్యుద్దిన్, ఫారుఖ్,వాజిర్, మాలోతు మహాలక్ష్మి, స్వప్న, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష విమర్శలకు హద్దులు ఉండాలి

### – మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజల తీర్పుతో ఎన్నుకోబడిన నాయకులను గౌరవించే సంస్కృతి ప్రతి రాజకీయ నాయకుడికి ఉండాలని వారు సూచించారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ టౌన్‌లోని శ్రీపాద ఐఎన్టీయూసీ భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడారు. ఇటీవల మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వంటి నాయకులను ఏకవచనంతో సంబోధించడం రాజకీయ పరిపక్వతకు నిదర్శనం కాదన్నారు. శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాలపై నిరం తరం కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి మంత్రి చేస్తున్న ప్రయత్నాలను చూసి రాజకీయ అసహనంతో కొందరు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. చట్టవ్యవస్థ, పోలీసు వ్యవస్థపై అనవసర ఆరోపణలు చేయడం కూడా ఎప సరైన పద్ధతి కాదని అన్నారు. ఏ కేసు విషయంలోనైనా పోలీసులు ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేపడతారని, కోర్టులు రాజ్యాంగబద్ధంగా నిర్ణయాలు తీసుకుంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రక్రియలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించే ప్రయత్నాలు ప్రజల్లో అపోహలు కలిగిస్తాయని చెప్పారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నా యని విమర్శించారు. రాజకీయ నాయకులు ఉపయోగించే భాష సమాజంపై ప్రభావం చూపుతుందని, అందువల్ల హుందాతనాన్ని పాటించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ నాయకత్వ ంపై అవమానకర వ్యాఖ్యలు కొనసాగితే ప్రజాస్వామ్యబద్ధ ంగా, రాజకీయపరంగా గట్టి సమాధానం ఇవ్వడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధ గా ఉన్నాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు పెద్ది సమ్మయ్య, మాజీ జడ్పీటీసీలు ఎల్లే రామ్మూర్తి, మైదం వరప్రసాద్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, కొప్పుల సత్యనారాయణ గౌడ్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్, కాటం సత్యం, మండల బిసి సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, సర్పంచులు వనం రామచంద్రరావు, చిందం మహేష్, పుల్లల భాగ్యలక్ష్మి కొమురయ్య, ముస్కుల నరేందర్ రెడ్డి, ఇల్లందుల సంజీవ్, కొండ దివ్య సుధాకర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్, ఎల్లా శశిరేఖ రాంమ్మూర్తి తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కండి

### – కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో,జూన్ 10( ప్రజాజ్యోతి )** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈనెల 13న నిర్వహించనున్న 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి చెందినవని, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. "బడి మనది... స్వచ్ఛత బాధ్యత కూడా మనదే" అనే భావనతో గ్రామాలు, పట్టణాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా పార్టీ జెండాలు, కండువాలు, రాజకీయ భేదాలను పక్కనపెట్టి తమ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల వద్దకు చేరుకుని పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లల విద్యకు భరోసా కల్పించినట్లవుతుందని బండి సంజయ్ పేర్కొన్నారు. గ్రామాల భవిష్యత్తుకు బాటలు వేసే ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమంలో భాగంగా ఈనెల 13న చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామాన్ని సందర్శించనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, అక్కడి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే పరిశుభ్రత కార్యక్రమంలో స్వయంగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరచడంతో పాటు పాఠశాల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నట్లు సమాచారం.

# పోశెట్టిపల్లెలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

### మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ

వేములవాడ రూరల్ మండల కేంద్రంలోని పోచేట్టిపల్లె గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు బోనాలను నెత్తిన మోసుకుంటూ డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘ సభ్యులు, యువకులు ఊరేగింపులో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం, ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా పోచమ్మ బోనాల వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చింతపంటి మల్లేశం గోపు మల్లేశంచింతపంటి ప్రవళిక గోపు ప్రవీణ్ కుమార్ తో ట,శేఖర్,చింతపంటి. రాములు,కులపెద్దలు తదితరులు పాల్గొ న్నారు



# పాఠశాలల ప్రారంభోత్సవాన్ని పండుగలా నిర్వహించాలి

## – డీఈవో ప్రశాంత్ రెడ్డి




**కరీంనగర్ బ్యూరో,జూన్ 10( ప్రజాజ్యోతి )** కొత్త విద్యా సంవత్సరానికి పాఠశాలల ప్రారంభోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 15న కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో 'బడిబాట' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, గత ఏడాదితో పోల్చితే ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం విద్యార్థుల నమోదు పెంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను సకాలంలో విద్యార్థులకు పంపిణీ చేయాలని చెప్పారు. జిల్లాను పెర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండెక్స్‌లో అగ్రస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నూతనంగా ఎంపికైన పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆయాలు, ఇన్‌స్ట్రక్టర్ల నియామక ప్రక్రియ కొనసాగుతోందని, ఆయా పాఠశాలలకు అవసరమైన పెయింటింగ్ పనులు, ఫర్నిచర్ త్వరలో అందజేస్తామని తెలిపారు. కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, పాఠశాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఫీజు నిర్మాణం, ఉపాధ్యాయుల వేతనాల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలని డీఈవో ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్లు, డీసీఈబీ కార్యదర్శి, పరీక్షల విభాగాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 12న రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పాటు చేస్తాం

## – రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, జూన్ 10( ప్రజాజ్యోతి )** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రెడ్డి కార్పొరేషన్ పాలక వర్గం ఈ నెల 12న ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రెడ్డి కార్పొరేషన్ కు పాలకవర్గం కామ నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వేముల రెడ్డిని తన స్వగృహంలో కలిసి డిమాండ్ చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామంటూ జాతీయం చేయడంతో వెంటనే కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్తో కార్పొరేషన్ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న వేం నరేందర్ రెడ్డిని కలిసి జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు కార్పొరేషన్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని ప్రభుత్వం జాప్యం చేయడం పట్ల ఎస్బిఐ రాష్ట్ర కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది దేనికి స్పందించిన వేముల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 12న పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అప్పటివరకు కార్పొరేషన్ ఏర్పాటుకు గల కార్యాచరణ చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రెడ్డి ఎక్కువేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు నాగర్త చంద్రారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నిధి తిరుపతి రెడ్డి సహాధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి వర్కింగ్ కార్యనిర్వాహక అధ్యక్షులు బండ గోపాల్ రెడ్డి నలుగుల కరుణాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు పాండురంగ రెడ్డి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి కొండాల్ రెడ్డి రామ్ రెడ్డి, ఐక్యవేదిక ప్రతినిధులు మోహన్ రెడ్డి, గోగురి పాపిరెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రతాపరెడ్డి, కాంతాళ సత్యనారాయణ రెడ్డి, ధనియాకుల భాస్కర్ రెడ్డి, యూత్ నాయకులు రాజిరెడ్డి, గంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, విటల్ రెడ్డి, రేవంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించిన వ్యక్తి అరెస్ట్

**ఇల్లంతకుంట, జూన్ 10( ప్రజాజ్యోతి )** మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించిన ఘటనలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు .ఎస్సైతెలిపిన వివరాల ప్రకారం, జూన్ 7న రాత్రి రేపాక గ్రామానికి చెందిన రణం పోశవ్వ తన కుమార్తెలతో కలిసి ఇంటి బయట కూర్చుని ఉండగా, అదే గ్రామానికి చెందిన జోగు మల్లేశం అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదు అందింది. దీనిపై ప్రశ్నించగా, మల్లేశం భార్య రాజవ్వ, కుమారుడు జోగు సందీప్ కలిసి ఫిర్యాదుదారురాలి కుమార్తె రణం రేణుకపై దాడి చేసి, ఇటుకరాయితో కొట్టడంతో పాటు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్న జోగు సందీప్ (30)ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు. మహిళలు, బాలికలపై జరిగే




నేరాలను పోలీసులు అత్యంత తీవ్రంగా పరిగణిస్తారని, వారి గౌరవానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం..

## ప్రభుత్వ విప్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ.



**కోనరావుపేట,జూన్.19(ప్రజాజ్యోతి)** నిరుపేద ప్రజలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, అన్నారు. కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన గౌరు రాజయ్య,50 వేలు మానుక కృష్ణవేణి, 17 వేల ఐదు వందలు చేకూట దయామని, 17 వేల ఐదు వందల రూపాయల చెక్కులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. అవసరమైన సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి గంగాధర్ గుప్తా, గోట్టే రుక్మిణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాసెట్టి నాగరాజు, అజీమ్ పాషా, నాయకులు పెంతాల శ్రీనివాస్, దర్ర రవి, సదానందం, అవదూత శ్రీధర్, మల్యాల మనోజ్, కర్ల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కరీంనగర్ నగర మేయర్



**చొప్పదండి, జూన్ 10 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబ సభ్యులను కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. భూపాలపట్నం గ్రామంలో మాజీ మండల అధ్యక్షుడు కిట్టు గౌడ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా పరామర్శించి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. గుమ్లాపూర్ లోని కుర్మాచలం శ్రీనివాస్ తల్లి మరణించగా వారిని పరామర్శించి మనోధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు మొగిలిమహేష్, మాజీ సర్పంచ్ గుంట రవి, భూమ్ రెడ్డి , ఉప సర్పంచ్ సముద్రాల సాయికిరణ్, మండల ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సురేష్ ,కొమ్ము రమేష్, గాండ్ల సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడాలపల్లిలో విషాదం.. యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య



**వీణవంక, జూన్ 10 ( ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని మామిడాల పల్లి గ్రామంలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన సింగరవేని సుధాకర్ (23) మృతిచెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, సుధాకర్ గతంలో ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడాడ్డు. అనంతరం ఆ అలవాటును విడిచిపెట్టి కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో కరీంనగర్‌లోని జిప్టో సంస్థలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ప్రతిరోజూ విధులకు వెళ్లి రాత్రి ఇంటికి చేరుకునే సుధాకర్, ఈ నెల 9న కూడా విధులు ముగించుకుని గ్రామానికి వచ్చాడు. కొద్దిసేపు ఇంటి వద్ద గడిపిన అనంతరం బయటకు వెళ్లిన అతను తిరిగి ఇంటికి రాలేదు. రాత్రి ఆలస్యమైనా సుధాకర్ ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామ పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామంలోని మంచినీళ్ల బావి సమీపంలో ఉన్న వేపచెట్టుకు ధోతితో ఉరివేసుకుని మృతిచెందిన స్థితిలో అతడు కనిపించాడు. ఈ దృశ్యం చూసిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి తల్లి సింగరవేని సారమ్మ ఇచ్చిన ఫిర్యాదులో తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి వెల్లడించారు. సుధాకర్ మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపగా, యువకుడి అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## "వార్డు సభలు సమస్యల పరిష్కారానికా? గొప్పలు చెప్పుకోవడానికా?"



**చొప్పదండి, జూన్ 10 (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కారం చూపాల్సిన వార్డు సభలు రాజకీయ వేదికలుగా మారడం బాధాకరమని చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ కుమార్ అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన చోట అధికార పార్టీ నాయకులు తమ ప్రభుత్వ గొప్పలు చెప్పుకోవడం సరైన విధానం కాదన్నారు. వార్డు సభలు ప్రజల సమస్యలు వినేందుకు, వాటికి గడువులోగా పరిష్కారాలు చూపేందుకు నిర్వహించాలన్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్వహించే ఈ సమావేశాలు ఏ ఒక్క పార్టీ ప్రచార కార్యక్రమంగా మారకూడదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రచారం చేయడం మానుకుని, వార్డు సభల అసలు ఉద్దేశ్యాన్ని నెరవేర్చాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు.

# ముగిసిన వార్డుల సభలు

### – నాలుగవ రోజు వార్డుల సభలో ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 10(ప్రజాజ్యోతి ):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజల కార్యచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో " ప్రత్యేక వార్డుల సభలు" ఘనంగా ముగిసాయి. బుధవారం నాలుగవ రోజు భగత్ నగర్, సప్తగిరి కాలనీ, మంకమ్మతోట, విద్యానగర్, గోదాంగడ్డ, కాశ్మీర్ గడ్డ, జ్యోతి నగర్, ముకరాంపుర, వావిలాల పల్లి, భాగ్యనగర్, ప్రాంతాల పరిదిలోని 11,12,22,42,43,44,45, 49,50,51,52,59,60,61,62,63,63,64 కు సంబంధించిన ప్రజలతో నగరంలోని రెవెన్యూ గార్డెన్ లో "ప్రత్యేక " వార్డుల సభ ఘనంగా జరిగింది. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,. సంబంధిత డివిజన్ల కార్పోరేటర్ల సమక్షంలో వార్డుల వారిగా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో నగరపాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాలు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల వారిగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ... అవగాహన పరిచారు. నగరపాలక సంస్థ కు చెందిన టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలు చేపట్టే విధి నిర్వహణ కార్యక్రమాలతో పాటు పారిశుధ్య విభాగం లో చేపట్టే పరిశుభ్రత, సెగ్రిగేషన్, పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాదులు, ప్లాస్టిక్ నివారణ తదితర అంశాలపై ప్రజలను అవగాహన పరిచారు. వార్డు ఆఫీసర్ల అధికారుల వారిగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి... ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.. ఈ సంధర్బంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెంధర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం... అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ దిశగా అడుగులు వేస్తుందన్నారు. ప్రజలకు రేషన్ కార్డుల మంజూరు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, తదితర పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కొత్తగా పెన్షన్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిదన్నారు. కొత్త దరఖాస్తులను పరిశీలించి... అర్హులకు పెన్షన్ అందించే ప్రక్రియ చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్త శుద్ధితో పని చేస్తూ... ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేస్తుందని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ పేరుతో రెండు విడతలుగా ఇండ్లను మంజూరు చేసిందన్నారు. మొదటి విడుతలో నియోజకవర్గం కు 1500 ఇండ్లు మంజూరు చేయగా... రెండవ విడుతలో 2000 ఇండ్లను మంజూరు చేసేందుకు సిద్దమైందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్దం చేసిందని తెలిపారు. ప్రజలు నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని... చెత్తను నాలుగు పద్దతుల్లో వేరు చేయాలని వారు. నగరపాలక సంస్థ కు స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పూర్తైన రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన వాటా 70 కోట్ల రూపాయలను విడుదల చేసి... అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్దం చేసింది తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాగస్వామ్యంతో నగరపాలక సంస్థ అభివృద్ధి కొసం అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో 840 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. నగర వ్యాప్తంగా అంతర్గత రోడ్ల అభివృద్ధి కోసం 30 కోట్ల సుడా నిధులను కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ పాత గెస్ట్ హౌజ్ ను సుడా నిధులతో షాపింగ్ కాంప్లెక్స్, పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, సంబంధిత డివిజన్ల కార్పోరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇతర రాష్ట్రాల డ్రైవర్లకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ:



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 10 (ప్రజాజ్యోతి)** జిల్లా రవాణా శాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్. ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ఒరిస్సా కర్ణాటక గుజరాత్ తమిళనాడు నుండి వచ్చిన డ్రైవర్లకు అవగాహన శిక్షణ ఇచ్చి అవగాహనా కల్పించారు రహదారి నిబంధనలు పాటిస్తూ అప్రమత్తతతో కూడిన డ్రైవింగ్ చేయడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో గల అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ కి ఒరిస్సా, గుజరాత్, తమిళనాడు,కర్ణాటక,మహారాష్ట్ర, వంటి వివిధ రాష్ట్రాల నుండి "స్కిల్ డెవలప్మెంట్ "డ్రైవింగ్ శిక్షణ నిమిత్తం వచ్చిన డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు డ్రైవింగ్ లో పాటించాల్సిన మెలకువలు నైపుణ్యాలు పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి దేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవింగ్ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది కోట్లాది మంది ప్రాణాలతో కూడుకున్న బాధ్యత అని గుర్తు చేశారు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన డ్రైవర్లకు ఇక్కడి అంతర్జాతీయ స్థాయి డ్రైవింగ్ స్కూల్లో అధునాతన సాంకేతికత తోకూడిన శిక్షణ పొందడం అభినందనీయం అన్నారు. డ్రైవర్లు తీసుకోవలసిన ముఖ్యమైన జాగ్రత్తలు ంబఎష్ట్రఱఅఎష్ట్ర1) అప్రమత్తత ముఖ్యం : సుధీర ప్రయాణాలు చేసినప్పుడు డ్రైవర్లు శారీరక మానసిక అలసట లేకుండా చూసుకోవాలి. నిద్ర మత్తు అనిపిస్తే వాహనాన్ని సరైన చోటు చూసుకుని పక్కకు ఆపి విశ్రాంతి తీసుకోవాలి. 2) వేగ నియంత్రణ : "అతివేగం ప్రమాదకరం" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. రహదారి పరిమితులను బట్టి వాహన వేగాన్ని నియంత్రించుకోవాలి. 3)సిగ్నల్ పాటించడం: జాతీయ రహదారుల మలుపుల వద్ద రోడ్డు సంకేతాలను కచ్చితంగా గమనిస్తూ డ్రైవింగ్ చేయాలి. 4)వాహన ఫిట్నెస్: ప్రయాణానికి ముందే బ్రేకులు టైర్లు లైట్లు హారన్ వంటి వాహన కండిషన్ను తనిఖీ చేసుకోవడం తప్పనిసరి. 5)డిఫెన్స్ డ్రైవింగ్ :ఎదుటి వాహనదారుడు తప్పు చేసిన ప్రమాదం జరగకుండా మనల్ని మనం కాపాడుకునే మెలుకువలను అరవర్చుకోవాలి. డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్,ఎట్టి పరిస్థితుల్లో చేయరాదన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన డ్రైవర్లు ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను, రక్షణ సూత్రాలను తమ దైనందిన డ్రైవింగ్లో ఉపయోగించి సురక్షిత ప్రయాణాలకు మార్గదర్శకులుగా నిలవాలని దేవుని శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనముల తనిఖీ అధికారి వంశీధర్,సహాయక మోటార్ వాహనముల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ,డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు ప్రిన్సిపల్ దురై మురుగన్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార అహంకారానికి ప్రజలే తీర్పు చెబుతారు

## – బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్



**రామగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** అధికార దుర్వినియోగంతో ప్రజల హక్కులను కాలరాస్తూ సమాజాన్ని అణచివేస్తున్న దుద్దిళ్ళ కుటుంబ రాజకీయాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రామగిరి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ అన్నారు. రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అక్రమ కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పాలన సాగించే ప్రయత్నాలను ఎవరూ సహించరని అన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. సీనియర్ నాయకుడు మ్యాధరవేన కుమార్ యాదవ్ మాట్లాడుతూ, అడవి శ్రీరాంపూర్‌లో జరిగిన ఘటనలో అసలు నిందితుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ, అతడిని కాపాడేందుకు బీఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్ పై అక్రమ కేసులు నమోదు చేసి అసలు అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. టీబీజీకేఎస్ నాయకుడు నాగలి సాంబయ్య మాట్లాడుతూ, నిజం మాట్లాడుతున్న పూదరి సత్యనారాయణ గౌడ్‌పై చర్యలు తీసుకోవడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని విమర్శించారు. బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇజ్జగిరి సాకేత్ మాట్లాడుతూ, పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోసం పనిచేయాల్సి ఉందని, ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం సరికాదన్నారు. విధి నిర్వహణలో పక్షపాతం ప్రదర్శించే అధికారులపై భవిష్యత్తులో చట్టబద్ధమైన చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. పార్టీ సీనియర్ నాయకుడు పుల్లెల కిరణ్ మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో గతంలో జరిగిన కక్షపూరిత రాజకీయాలను ప్రజలు ఇంకా మరచిపోలేదని అన్నారు. అధికార బలంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి పరిస్థితులను మళ్లీ సృష్టించే ప్రయత్నాలను సహించరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గాజుల ప్రసాద్, ఆసం తిరుపతి, దామర శ్రీనివాస్, సైండ్ల సత్యనారాయణ, జాపతి శేఖర్, ధర్మల సంపత్, రొడ్డ శ్రీనివాస్, సుభాన్, ఇజ్జగిరి భూమయ్య, బొంకూరి పోశం, గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో మొక్కల నాటకం.. మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



**ఇల్లందకుంట జూన్ 10(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్, ఇల్లందకుంట ఎస్‌హెచ్ఓ జి. సదయ్య, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. చెట్లు మనిషి జీవితానికి ప్రాణాధారమని, స్వచ్ఛమైన గాలి, వర్షాలు, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం మొక్కల పెంపకం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని పెద్ద చెట్టుగా పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజాన్ని కూడా నాశనం చేస్తాయని హెచ్చరించారు. ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అలాగే రాష్ట్ర పోలీసు శాఖ చేపడుతున్న "అలైవ్ అరైవ్" కార్యక్రమం గురించి వివరించారు. రహదారి ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్థులు పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతలపై పోలీసులు కల్పించిన అవగాహనను అభినందించారు. మొక్కల సంరక్షణకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గ్రామంలో పర్యావరణ చైతన్యంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన, రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఉపయోగపడింది.

# రామయ్యపల్లిలో గ్రామసభ నిర్వహణ

## – అభివృద్ధి పనులు, రైతుల సమస్యలపై చర్చ

**ధర్మారం, జూన్ 10(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ మూల మంగ మల్లేశం గౌడ్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు. వ్యవసాయశాఖ పెద్దపల్లి ఏడి శ్రీనాథ్ రైతులకు ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ మంగ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఈఓ ప్రకాష్, రెవెన్యూ అధికారి గంగాజమున, రామగిరి శాస్త్రవేత్త కిరణ్, ఏఈఓ వినిత్, విద్యుత్ శాఖ లైన్‌మన్ శ్రీనివాస్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, గ్రామ కార్యదర్శి శైలజ రాణి, ఉపసర్పంచ్ గట్టమ్మ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో విడియమ్ 'జాయ్ ఆఫ్ విన్నింగ్' ప్రమోషన్ ప్రారంభం



**కరీంనగర్ కలెక్టరేట్, జూన్10(ప్రజాజ్యోతి)** ప్రముఖ కిచెన్ ఉపకరణాల తయారీ సంస్థ విడియం అంజయ్య మల్యాల హోమ్ వరల్డ్ భాగస్వామ్యంతో కరీంనగర్‌లో "జాయ్ ఆఫ్ విన్నింగ్" వినియోగదారుల ప్రమోషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రమోషన్‌లో భాగంగా రూ. 2,500 లేదా అంతకంటే ఎక్కువ విలువైన విడియమ్ ఉత్పత్తులను కొనుగోలు చేసే వినియోగదారులకు స్క్రాచ్ కార్డుల ద్వారా ఖచ్చితమైన బహుమతులు అందించనున్నారు. మిక్సర్ గ్రైండర్లు, ఎలక్ట్రిక్ కెటిల్స్, వాటర్ బాటిల్స్, కాస్ట్ ఐరన్ దోసె పెనాలు, నగదు డిస్కౌంట్లు తదితర ఆకర్షణీయమైన బహుమతులు ఇందులో అందుబాటులో ఉంటాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్ జూన్ 10, 2026 నుంచి ఆగస్టు 15 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు అదనపు ప్రయోజనాలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రమోషన్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విడియమ్ నేషనల్ సేల్స్ మేనేజర్ సంతోష్ కుమార్, రీజినల్ మేనేజర్ సోమ వెంకటేష్, అంజయ్య మల్యాల హోమ్ వరల్డ్ అధినేత మల్యాల దిలీప్, ఏరియా సేల్స్ మేనేజర్ తాటి శ్రీనివాస్, ఏరియా సేల్స్ ఎగ్జిక్యూటివ్ కొత్తకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# ప్రధాని మోడీ దీర్ఘాయుష్షు , దేశాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు



**ఇల్లందకుంట, జూన్ 10(ప్రజాజ్యోతి):** దేశానికి అహర్నిశలు సేవలందిస్తూ వరుసగా 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రిగా విజయవంతమైన పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు మరియు దేశాభివృద్ధి కోసం ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధాని మోడీ నాయకత్వంలో శగా ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని కొనియాడారు. దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా 12 ఏళ్లుగా సుపరిపాలన అందిస్తున్న ప్రధాని మోడీ మరింత శక్తి సామర్థ్యాలతో దేశానికి సేవలు అందించాలని కోరుతూ ప్రత్యేక అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు. దేశంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చింతల ఐలయ్య, ఇంగ్లే ప్రభాకర్ రావు, రావుల విజయ్‌బాబు, గుడికందుల పావని, భరత్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడింది.

## తిమ్మాపూర్ మండలం లో ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్ జూన్10 (ప్రజాజ్యోతి):- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం మానకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బర్త్ డే కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మానకొండూర్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేశారు. బాణసంచా కాల్చారు. తిమ్మాపూర్ మండలంలో కవ్వంపల్లి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, తిమ్మాపూర్ మండల మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ సంపత్, ఉప సర్పంచ్, ఎల్లారెడ్డి,వార్డు మెంబర్ లు పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి,శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేష్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి,తమ్మనవేణి రమేశ్ లతోపాటు, అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు బండెల మహేందర్, అలాగే వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



(కోరుట్ల ,ప్రజాజ్యోతి ,జూన్ 10) కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డ్ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ పట్టణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలు, రోడ్లు, ఉచిత కరెంట్ బిల్లు, ఇందిర ఇండ్లు, వంటి తదితర సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా మహిళలకు మహిళా సాధికారతకు డ్వాక్రా గ్రూపులో ఏం చేయాలో సూచించారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు బస్సులు ,ఇండస్ట్రీలు, వంటి స్కీములను మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమ ంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవాడి కృష్ణారావు మాట్లాడుతూ రత్నాకర్ రావు హయాంలో ఇచ్చినవే ఏసుకొని గుట్ట ,అయ్యప్ప గుట్ట, మాదాపూర్ కాలనీ ఇందిరమ్మ ఇండ్లని,మరెన్నో ఇండ్లను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అతి త్వరలో రోడ్ల నిర్మాణం కూడా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం. చిరంజీవి మాట్లాడుతూ రోడ్డు ప్రయాణాల్లో యాక్సిడెంట్లు నిర్మూలనకై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు లోను కాకుండా యువతను కాపాడాలని ఆయన సూచించారు. అలాగే సైబర్ నేరాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడం ఎలాగో ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం చిరంజీవి,మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ,మున్సిపల్ , తోట గంగాధర్ ,కమిషనర్ రాఘవేంద్ర, విద్యుత్ శాఖ ఏయి శ్యామ్, వార్డ్ ఆఫీసర్ అనిల్, భూమారెడ్డి,అంగన్వాడి మేడం, మహిళా మండల ఆర్పి జయశ్రీ, రవి, మహేష్, శ్రీధర్, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన ధర్మారం కాంగ్రెస్ నాయకులు



ధర్మారం,జూన్ 10(ప్రజా జ్యోతి న్యూస్):మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ధర్మారం మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాంటి నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. శ్రీధర్ బాబు కుటుంబం దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగుతోందని, మంథని నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేసిందని గుర్తుచేశారు. డీసీసీ కార్యదర్శి కొత్త నర్సింహులు మాట్లాడుతూ, రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు,కుల ప్రాతిపదికన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని పుట్ట మధుకు సూచించారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించి, అభివృద్ధి అంశాలపై చర్చ జరగాలని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్ మాట్లాడుతూ, శ్రీధర్ బాబు ప్రజా జీవితంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడని చెప్పారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవాన్ని పాటించాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరగడం ప్రజాస్వామ్యానికి మంచిదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు సర్పంచులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు,యువ నాయకులు, మండల మరియు గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం ఎన్నికలు



వేములవాడ,జూన్,10:ప్రజాజ్యోతి వేములవాడపట్టణం లో బుధ వారం రోజున పట్టణ స్వర్ణకార సంఘం 7 వ సారి ఎన్నికలు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ద్వార మూడు ఏండ్ల పదవి కాలంకు గాను ఎన్ని కలు ప్రశాంతమైన వాతావరణం లోజరిగాయి పట్టణంలో స్వర్ణకార వృత్తి సంఘం సభ్యులు 236 మంది సభ్యులకు గాను 232 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇట్టి ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థులుగా గిన్నెల శ్రీనివాస్,రంగు శ్రీనివాస్ లు మరియు ప్రధాన కార్యదర్శులుగా కనపర్తి కిరణ్ కుమార్,కనపర్తి రామ్ కుమార్లు పోటీచేయడం జరిందని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. అధ్యక్షులుగా పోటీలో నున్న గిన్నెల శ్రీనివాస్ కు 106 ఓట్లు ,రంగు శ్రీనివాస్ కు122 ఓట్లు వచ్చాయి ప్రధాన కార్యదర్శులుగా పోటీలో కనపర్తి కిరణ్ కుమార్ కు 159 ఓట్లు ,కనపర్తి రామ్ కుమార్ కు 68 ఓట్లు లభించాయి. అధ్యక్షునిగా 16 ఓట్లతో రంగు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా 91 ఓట్లతో కనపర్తి కిరణ్ విజయం సాధించారు. ఓట్లు వేసి గెలిపించిన స్వర్ణకార సంఘం సభ్యులకు గెలుపొందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపా రు. ఎన్నికల పరిశీలకులుగా పొలాస నరేందర్, పొలాస శంకర య్య, పొలాస రాజేశ్వర్,తిప్పర్తి హన్మాండ్లు,ఇందురి రామయ్య వ్యవహరించగా, ఎన్నికల నిర్వాహకులు శ్రీరామోజు శ్రీనివాస్,శ్రీ రామో జు శివకుమార్ ,గజ్జెల హన్మయ చారి,కట్ట రమణ, కత్తు రోజు వెంకటే ష్ తదితరులు సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించి అందరి మన్ననలను పొందారు. కార్యక్రమంలఅన oతరంగెలుపొ oదినఅధ్యక్షులుప్రధాన కార్యదర్శి కమిటీ సభ్యులును కుల బంధవులు సన్మానంచేశారు విశ్వకర్మ టీవీ చానల్ ప్రొప్రేటర్ కొండోజురవీంద్రచారిపాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక



### – జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన ధర్మారం ఆదర్శ పాఠశాల

ధర్మారం, జూన్ 10 (ప్రజాజ్యోతి న్యూస్): ధర్మారం ఆదర్శ పాఠశాలకు చెందిన ఐదుగురు 8వ తరగతి విద్యార్థులు జాతీయ ఆదాయ–ప్రతిభా ఆధారిత ఉపకార వేతన పథకం (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికై పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో టి. శ్రావణ్ తేజ, ఎన్. ఇందిరా ప్రియదర్శిని, టి. ఆదిత్య, ఎం. వైష్ణవి, చి. అశ్వతేజ జాతీయ స్థాయిలో ఉపకార వేతనానికి ఎంపికయ్యారని ఆయన వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 12 వేల చొప్పున ఉపకార వేతనం పొందనున్నారని తెలిపారు. ఒకే విద్యా సంవత్సరంలో ధర్మారం మండలానికి చెందిన ఒకే పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు. రానున్న విద్యా సంవత్సరాల నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్ష కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఈ ఉపకార వేతనానికి ఎంపికయ్యేలా కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏసిబి వలలో సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ అరెస్ట్



కరీంనగర్ బ్యూరో. జూన్ 10(ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న దనుక రాధికను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కరీంనగర్ రేంజ్ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, కాంట్రాక్టర్ల బిల్లుల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడం వంటి అధికారిక పనుల కోసం బినామీ ఖాతాల ద్వారా కాంట్రాక్టర్ల నుంచి అక్రమ కమీషన్లు వసూలు చేసినట్లు విచారణలో గుర్తించారు. అలాగే ఇటువంటి లావాదేవీలకు సహకరించేలా అవుట్‌సోర్సింగ్ సిబ్బందిపై అనవసర ఒత్తిడి తీసుకువచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఐసీడీఎస్‌కు గుడ్లు, పప్పులు మరియు ఇతర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నుంచి లంచాలు డిమాండ్ చేసి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరియు తన కుటుంబ సభ్యుల ఖాతాల ద్వారా యూపీఐ లావాదేవీల రూపంలో నగదు స్వీకరించినట్లు ఏసీబీ గుర్తించింది. జూన్ 2022 నుంచి ఏప్రిల్ 2024 మధ్య కాలంలో ఈ విధంగా రూ. 2,37,500 అక్రమంగా పొందినట్లు అధికారులు తెలిపారు. అధికార విధులను నిజాయితీ లేకుండా నిర్వహించి అక్రమ ప్రయోజనం పొందినందుకు ఆమెపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. అరెస్టు చేసిన రాధికను కరీంనగర్‌లోని ఎస్పీఈ ఒ ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరుస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినా వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# వివో బిల్డింగ్స్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి..



– ఉపాధి కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలి.

– జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో. జూన్ 10(ప్రజాజ్యోతి) జిల్లాలో వివో బిల్డింగుల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, వివో బిల్డింగుల నిర్మాణం, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అమలు, కిశోర బాలికల సంఘాల ఏర్పాటు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల స్థాపన తదితర అంశాలపై ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వివో బిల్డింగుల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంకుల స్థాపనకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని, మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మరిన్ని పనులను గుర్తించి గ్రామీణ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన ఇళ్లకు వెంటనే ప్రొసీడింగ్స్ అందించాలని, కొత్తగా మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం గురించి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన కుటుంబాలు పథకం ప్రయోజనాలు పొందేలా చూడాలని తెలిపారు. సమీక్షకు వచ్చిన అన్ని అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన కలెక్టర్, లక్ష్యాల సాధనకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌చార్జి జెడ్పీ సీఈవో పవన్ కుమార్, డీఆర్డీఓ గీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.




# అడుగగానే బోరు వేపించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి జూన్ 10 (ప్రజాజ్యోతి) గొల్లపల్లి మండలం రంగధముని పల్లె గ్రామంలోని కోస్నపల్లి ఏరియాలో పబ్లిక్ మోటార్ సప్లై లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ అన్న దృష్టికి తీసుకవెల్లగా సానుకూలంగా స్పందించి, తక్షణమే నిధులు మంజూరు చేసి బోర్‌వెల్ వేయించి నీటి సమస్యను పరిష్కరించినందుకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ ఒ సర్పంచ్ జిల్లా అఖిల అనిల్ కుమార్, ఉప సర్పంచ్ ఎలగందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు కాంచెట్టి తిరుపతి, కొండ లక్ష్మీ గంగయ్య, కాసారపు సతీష్, నలవాల లక్ష్మి పోచమల్లు, నల్వాల తిరుపతి భాగ్య, వేములవాడ లాస్య శ్రీనివాస్, నాయకులు ఎనగందుల కమలాకర్, అలాగే గ్రామస్తులు నలువాల హరిష్, పెరవేని స్వామి, పెద్దూరి రవీందర్, జగిశెట్టి బుచ్చయ్య, అడిశర్ల రాజయ్య, సామల వెంకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నడిమెట్ల మహేందర్, జీపీ సిబ్బంది పెద్దూరి మల్లేశం, గుంటుకుల రమేష్, బిరుదుల చంద్రయ్య మరియు అనంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రామాజీపేటలో శ్రీ గంగమ్మ జాతర బోనాలు ఘనంగా నిర్వహణ

– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి



రాయికల్, జూన్ 10 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని రామాజీ పేట గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గంగమ్మ జాతర బోనాల కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, వ్యవసాయాభివృద్ధి కలగాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తా యని పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, బోయిని నరేందర్, పల్లికొండ రవికిరణ్, నాయకులు ఆర్మూరి రాజు, తోకల నరేష్, ఎర్రరెడ్డి, కనికరపు రాజేష్, పందిరి శ్రీనివాస్, ఎనుగంటి నరేష్, ఇద్దం గంగారెడ్డి, పార్టీ కార్యకర్తలు, గంగపుత్ర సంఘ సభ్యులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ గంగమ్మ జాతర సందర్భంగా రామాజీపేట గ్రామం భక్తి పారవశ్యంతో కళకళలాడగా, బోనాల ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# రైతుల దోపిడీ, ఇసుక అక్రమాలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ సమాధానం చెప్పాలి

**– మంత్రి రాజీనామా కంటే ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలి.**

**– బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి**



జగిత్యాల ప్రతినిధి, జూన్10(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రైతుల ధాన్యం సేకరణలో జరుగుతున్న మిల్లర్ల దోపిడీ, ధర్మపురిలో ఇసుక అక్రమ రవాణాపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టమైన సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం సేకరణలో ట్రక్ షీట్లకు, ధర్మకాంటా తూకానికి మధ్య భారీ వ్యత్యాసం ఉంటోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తనకు అందిన 544 బ్యాగుల ధాన్యానికి, ట్రక్ షీట్‌లో 28 క్వింటాల కోత విధించారని, ఇది మిల్లర్ల దోపిడీకి ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. జిల్లాలో సుమారు రూ. 125 కోట్ల మేర దోపిడీ జరిగిందని, ఇందులో అధికార యంత్రాంగం, నేతల పాత్రపై విచారణ జరగాలని కోరారు. ధర్మపురిలో తహశీల్దార్ సీజ్ చేసిన రూ. 30 లక్షల విలువైన ఇసుక డంప్ ఎక్కడికి పోయిందని ఆయన ప్రశ్నించారు. ఈ దోపిడీ ఎవరి జేబుల్లోకి వెళ్తుందో మంత్రి వివరణ ఇవ్వాలన్నారు. అధికారం రాగానే వాస్తవాలను విస్మరిస్తున్న లక్ష్మణ్ కుమార్, తాను రాజీనామా చేస్తానని సవాల్ విసరడం కంటే, ప్రజా సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. రెండున్నరేళ్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టకపోవడం, రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను గాలికి వదిలేయడంపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నారని, ప్రజాస్వామ్య దేశంలో ఇది సరైన పద్ధతి కాదని విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమాను రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని, ప్రభుత్వం ఇకనైనా రైతు సంక్షేమంపై చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ మున్నా,మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సందర్భం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ఎందుకు..?

**తెలంగాణ సాంప్రదాయాన్ని విస్మరిస్తున్న ఎమ్మెల్యే:**

**మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్**

రాయికల్, జూన్ 10 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఆడపడుచులకు పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో చీరలు సారెగా పెట్టడం ఆనవాయితీ అని, అలాంటి సాంప్రదాయాన్ని విస్మరించి ఎలాంటి సందర్భం లేకుండా "ఇందిరమ్మ చీరల పంపిణీ" పేరుతో హడావుడి చేయడం సరికాదని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. బుధవారం రాయికల్ పట్టణంలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇటీవల జగిత్యాల పట్టణంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని మహిళలను ఆధార్ కార్డులతో రావాలని సూచించి, ఫంక్షన్ హాల్‌లో గంటల తరబడి నిరీక్షింపజేసి చివరికి కార్యక్రమాన్ని రద్దు చేయడం బాధాకరమన్నారు. చీరలంటే మహిళలకు ప్రత్యేకమైన అభిమానం ఉంటుందని, వారి భావోద్వేగాలను ఆసరాగా చేసుకుని ఆశలు చూపించి ఇబ్బందులకు గురిచేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతిలో పండుగలు, శుభకార్యాల సందర్భంగా మహిళలకు చీరలు బహూకరించడం ఆనవాయితీ అని, ఎలాంటి పర్వదినం లేకుండానే ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో సంబంధిత ప్రజాప్రతినిధులకే తెలియాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అమలులో ఉన్న



బతుకమ్మ చీరల పథకానికి పేరు మార్చి ఇందిరమ్మ చీరలుగా పంపిణీ చేస్తోందని, ఈ విషయాన్ని మహిళలు గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడుస్తున్నా ప్రజలకు ఉపయోగపడే పథకాలను సజావుగా అమలు చేసిన పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రజా సేవ ముసుగులో కాంట్రాక్టు పనులపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నారని, అప్పుడప్పుడు ఇందిరమ్మ చీరల కార్యక్రమాల ద్వారా మహిళల్లో తన పేరును గుర్తు చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని దావ వసంత సురేష్ ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో రాయికల్ పట్టణ, మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, బర్కం మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మరంపెల్లి రాణి సాయి కుమార్, ఉదయశ్రీ, నాయకులు గోపు రాజిరెడ్డి, రాంపతి రావు, రాజేందర్ గౌడ్, ప్రశాంత్ రావు, సంతోష్ రావు, రామ్ ప్రసాద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

**.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు**

**.. మున్సిపల్ కమిషనర్ మనోహర్**



రాయికల్, జూన్ 10 (ప్రజా జ్యోతి) విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. రాయికల్ పట్టణంలో "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం 10వ వార్డు లో "వార్డు సభ"ను మేరు సంఘ భవనంలో నిర్వహించారు. వర్షాకాలంలో ఏర్పడే ముందస్తు చర్యలు,తడి చెత్త – పొడి చెత్త సేకరణ,పర్యావరణ పరిరక్షణ,నీటి పొదుపు,ఇంకుడు గుంతల ఏర్పాటు,మహిళల సంరక్షణ,అరైవ్ –ఎలైవ్,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మహిళ గ్రూప్ సభ్యులకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేశారు. వార్డు లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం పదో వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి ఆధ్వర్యంలో పదవ తరగతి,ఇంటర్మీడియట్,పాలిటెక్నిక్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులను సాల్వతో ఘనంగా సన్మానించి కాలేజీ బ్యాగులను అందించారు. 10మంది చిన్నారులకు పలక,వాటర్ బాటిల్, స్లేట్ పెన్సిల్ బాక్స్ అందించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్ హరీష్, సుష్మ,వార్డు అధికారి ప్రత్యూష, నాయకులు మచ్చ శేఖర్, బాపురపు నరసయ్య,రాజీవ్, లింగంపల్లి సుభాష్,కాశవేణి రాజేష్,రాంప్రసాద్,గంగారెడ్డి, మల్లేష్, మెప్మా సుజాత ,అనూష, శ్యామల, అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమ,పుష్పలత,ఏ ఎన్ ఎం ఫాతిమా,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో 'బడిబాట' అవగాహన: విద్యార్థుల నమోదు పెంచడమే లక్ష్యం

బీర్‌పూర్, జూన్ 08 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు 'బడిబాట' కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రస్తుతం బీర్ పూర్ జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంస్థ కౌన్సిలర్ ప్రణీత ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఉచిత టైలరింగ్, బ్యూటీ పార్లర్ శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణా శిబిరానికి బడిబాట బృందంతో వెళ్లిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అక్కడ ఉన్న మహిళలను కలిసి కమ్యూనిటీ మోటివేషన్ చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా వారిని సంప్రదించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ, తమ పీఎం శ్రీ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యాబోధన అందుతోందని వివరించారు. గతంలో తమ పాఠశాల నుండి గురుకుల పాఠశాలలకు ఎంపికైన విద్యార్థుల వివరాలను వారికి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలైన రెండు జతల యూనిఫారాలు, డిజిటల్ ఎడ్యుకేషన్, ఇంగ్లీష్ మీడియం బోధన, పాఠశాలలోని కిచెన్ గార్డెన్ విశిష్టతలను వివరించి మోటివేట్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఈ సదుపాయాలను సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కౌన్సిలర్ ప్రణీత, శిక్షకురాలు రమ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ఎస్ హెచ్ జి మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, కందుకూరు లలిత, గంగిపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.